CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 45 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప బుధవారం 22 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 45 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA WED 22 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది

- శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- గూగుల్ రాకకు అదే కారణమన్న సీఎం చంద్రబాబు
- రాజకీయ ముసుగులో పెరిగిపోతున్న నేరాలు, విద్వేషాలు
- పోలీసుల కుటుంబ సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
- సోషల్ మీడియా నేరాలు పోలీసులకు పెను సవాలు
- మంగళగిరిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయన్న నమ్మకంతోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబ డులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.

**గూగుల్ రాకకు అదే కారణం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి పూర్తి భద్రత ఉంటుందన్న భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు. "శాంతిభద్రతలు అనే పునాదిపైనే అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి ఉంటాయి. సమాజంలో అశాంతి, అలజడి ఉంటే ఏ ఒక్క పరిశ్రమా రాష్ట్రం వైపు చూడదు. అందుకే శాంతిభద్రతల విషయంలో నేను ఎప్పుడూ కఠినంగా ఉంటాను. ఆ నమ్మకంతోనే విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఇలాంటివి మరిన్ని రావాలంటే పోలీస్ వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచివేయడంలో ఏపీ పోలీసులది ప్రత్యేక గుర్తింపు అని ప్రశంసించారు.

**పోలీసులది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లఢఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది

వివరాలు 2లో..

## భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..?

### నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం



- భీమవరం డీఎస్పీ జయసూర్యపై పవన్‌కు ఫిర్యాదులు
- పేకాట శిబిరాలు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు
- పశ్చిమ గోదావరి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన పవన్ కల్యాణ్

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారశైలిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. డీఎస్పీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని

వివరాలు 2లో..



## ఏపీకి గూగుల్ రాకపై తమిళనాట రాజకీయ రగడ...

### ఒక్క మాటతో తేల్చేసిన నారా లోకేశ్

- విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్
- తమిళనాడు డీఎంకేపై అన్నాడీఎంకే విమర్శలు
- డీఎంకే ప్రభుత్వ వైఫల్యం వల్లే పెట్టుబడి ఏపీకి వెళ్లిందన్న అన్నాడీఎంకే
- గూగుల్ సీఈవో తమిళ వ్యక్తి అయినా పెట్టుబడి తేలేకపోయారని విమర్శ
- ఈ రాజకీయ వివాదంపై స్పందించిన ఏపీ మంత్రి నారా లోకేశ్‌ఓ

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వ్యవహారం పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో రాజకీయ దుమారం రేపుతోంది. ఈ పరిణామంపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. తమిళనాడులోని అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే మధ్య జరుగుతున్న మాటల యుద్ధానికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను ఆయన పంచుకున్నారు.విశాఖకు గూగుల్ రూపంలో

వివరాలు 2లో..

## 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వరలో పోస్టింగ్‌లు



- పోలీసు నియామకాలపై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు
- 6 వేల ఉద్యోగాలకు త్వరలోనే పోస్టింగ్స్ ఇస్తామని వెల్లడి
- గత ఐదేళ్లలో ఒక్క రిక్రూట్‌మెంట్ కూడా జరగలేదని విమర్శ
- రాష్ట్రంలో పోలీస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామన్న మంత్రి
- సమస్యలున్నా ఉద్యోగులందరికీ డీఏ ఇచ్చామని వ్యాఖ్య

వివరాలు 2లో..

## నేటి నుంచి యూఏఈలో సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

- నేటి నుంచి మూడు రోజుల పాటు సీఎం చంద్రబాబు యూఏఈ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- పలు అంతర్జాతీయ సంస్థల అధినేతలతో చంద్రబాబు భేటీ
- సీఐఐ రోడ్ షో, ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొననున్న సీఎం
- సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల బృందం పర్యటన

వివరాలు 2లో..



## ప్రొద్దుటూరును క్యాసినో అడ్డాగా మార్చారు రాచమల్లు సంచలన ఆరోపణలు

- ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయన్న రాచమల్లు
- క్యాసినో, మట్కా, బెట్టింగ్ విచ్చలవిడిగా సాగుతున్నాయని ఆరోపణ
- టీడీపీ నేతలే ఈ దందాలు నడుపుతున్నారన్న రాచమల్లు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం అసాంఘిక కార్యకలాపాలకు కేం ద్రంగా మారిందని, అధికార టీడీపీ నాయ కులే ఈ వ్యవహారాలను నడిపిస్తున్నారని వైసీపీ



## రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

### దీపావళి లేఖలో ప్రధాని మోదీ

- దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ లేఖ
- రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామన్న ప్రధాని
- జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు వేల కోట్ల ఆదా అని వెల్లడి
- స్వదేశీ వస్తువులనే వాడాలంటూ ప్రజలకు పిలుపు
- త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందన్న మోదీ

వివరాలు 2లో..



## పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు



- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న అనిత
- పోలీసు శాఖలో 6,100 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని వెల్లడి
- మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:పోలీసు శాఖను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6,100 పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని ఆమె స్పష్టం చేశారు. ఈరోజు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో నిర్వహించిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు పోలీసుల త్యాగాలే కారణమని కొనియాడారు.

వివరాలు 2లో..

## తాడిపత్రి ఏఎస్పీపై జేసీ ఫైర్.. యూపీకి తిప్పి పంపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు

- తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్‌పై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఏఎస్పీకి చదువు తప్ప బుద్ధి, జ్ఞానం లేవని వివాదాస్పద వ్యాఖ్య
- ఘర్షణలు జరిగితే ఏఎస్పీ భయపడి పారిపోతారని ఎద్దేవా

పెన్ పవర్ డెస్క్:స్థానిక ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఎస్పీకి చదువు మాత్రమే ఉందని, బుద్ధి, జ్ఞానం ఏమాత్రం లేవని సంచలన వ్యాఖ్యలు చేశారు. పదివేల మందితో సంతకాలు సేకరించి ఆయన్ను తిరిగి ఉత్తరప్రదేశ్‌కు పంపించేస్తామని హెచ్చరించారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి నివాళులర్పించిన అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ తీరుపై

వివరాలు 2లో..



## ఆస్ట్రేలియా పర్యటనలో నారా లోకేశ్ చొరవ...

### ఏపీ ఆక్వా రైతులకు భారీ ఊరట



- భారత రొయ్యల దిగుమతికి ఆమోదం తెలిపిన ఆస్ట్రేలియా
- ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేశ్ వెల్లడి
- వైట్ స్పాట్ వైరస్ కారణంగా ఉన్న అడ్డంకులు ఇక దూరం
- అమెరికా సుంకాలతో నష్టపోయిన ఆక్వా రంగానికి గొప్ప ఊరట
- కొత్త మార్కెట్ల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సఫలం
- సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియాతో భాగస్వామ్యంపై లోకేశ్ చర్చలు ఫలప్రదం

పెన్ పవర్ డెస్క్:అమెరికా విధించిన భారీ సుంకాలతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు భారీ ఊరట లభించింది. భారత రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా

వివరాలు 2లో..




# రెండు లక్షల మందికి ఉద్యోగాలు

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కూడా జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఒక గిగావాట్ డేటా సెంటర్‌ను విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. అయితే గూగుల్ కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రాంతాలను ఎంపిక చేసింది. ముడసర్లోవ, తర్లువాడ, రాంభిల్లి మండలంలోని భూములను గూగుల్ కోసం కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ ప్రతినిధులు ఆ ఆయా ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఐదేళ్లలో సుమారుగా లక్షా 33 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఢిల్లీలో ఇటీవల ఏపీ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు గూగుల్ సంస్థ విశాఖలో వేయి మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం విశాఖలో స్థల పరిశీలన జరుగుతోంది. గూగుల్ సంస్థ ప్రతినిధులు విశాఖలో పర్యటిస్తున్నారు. అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నారు. గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం తర్లువాడ, ముడసర్లోవ ప్రాంతాలతో పాటుగా అనకాపల్లిలో జిల్లాలోని రాంబిల్లి మండలంలోని భూములను కూడా కేటాయించనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ కన్సల్టెంట్లు.. ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. గూగుల్‌కు కేటాయించిన భూములలో సర్వే చేపట్టి అనంతరం హద్దులను నిర్దేశించనున్నారు.గూగుల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములలో తొలుత తర్లువాడ వద్ద పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ముడసర్లోవ వద్ద గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం కేటాయించే భూములు.. సింహాచలం ఆలయానికి చెందినవి. దీంతో దేవస్థానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రాంబిల్లిలోని భూములు నౌకాదళం కేంద్రానికి సమీపంలో ఉన్నాయి. దీంతో నౌకాదళం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న మీదట.. తర్లువాడ వద్ద భూములు సిద్ధంగా ఉండటంతో అక్కడే తొలుత పనులు ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీస్ భద్రతను కూడా పెంచారు. త్వరలోనే సర్వే చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫెన్సింగ్ నాటే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న గూగుల్ సంస్థ.. ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. గూగుల్ పెట్టుబడుల ద్వారా విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని ప్రభుత్వం చెప్తోంది. మరోవైపు అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావటం విశేషం. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 2028-32 మధ్య కాలంలో ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని అంచనా.అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,88,220 ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు. మరోవైపు డేటా సెంటర్ వలన ఎక్కువగా ఉద్యోగాలు రావని వైసీపీతో పాటు మరికొందరి వాదన. కేవలం డేటా స్టోరేజీ కోసం మాత్రమే ఉపయోగిస్తారని.. దీనితో లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావటం కష్టమంటున్నారు. అయితే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులతో మరిన్ని కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంటుందని.. ప్రభుత్వం చెప్తోంది.

# పోలీసుల వల్లే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

విధి నిర్వహణలో వారికి అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని, నేరాల నియంత్రణలో ఏపీ పోలీసులు దేశంలోనే ముందున్నారని ప్రశంసించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అనిత ఉద్ఘాటించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా 'ఈగల్ టీం'ను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించామని చెప్పారు. నిఘాను మరింత పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె వివరించారు.

# భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..?

## నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం

- మొదటి పేజి తరువాయి

జిల్లా ఎస్పీని ఆయన ఆదేశించారు.

భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఆయన నేరుగా సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి పలు ఫిర్యాదులు అందాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న పవన్ కల్యాణ్ నేరుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు.తన దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, డీఎస్పీ జయసూర్య పనితీరుపై నివేదిక పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు సివిల్ వివాదాల జోలికి వెళ్లకుండా చూడాలని, ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ శాంతిభద్రతలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు.అంతేకాకుండా, భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణల విషయాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# తాడిపత్రి ఏఎస్పీపై జేసీ ఫైర్.. యూపీకి తిప్పి పంపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆయన ఎప్పుడూ పోలీస్ డ్రెస్సులో కనిపించలేదు. ఆయనకు చదువు తప్ప బుద్ధి, జ్ఞానం, తెలివి లేవు. ఈ ఉద్యోగానికి ఆయన అనర్హుడు" అని జేసీ విమర్శించారు. తాను కార్యాలయం ముందు నిరసన తెలిపితే, ఏఎస్పీ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నారని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో ఎక్కడైనా రాళ్ల దాడి జరిగితే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతారని ఆరోపించారు.ఏఎస్పీ రోహిత్ కుమార్ తాడిపత్రికి వచ్చిన తర్వాత కూడా నేరాల సంఖ్య ఏమాత్రం తగ్గలేదని, టీడీపీ అధికారంలోకి వచ్చాకే క్రైమ్ రేట్ తగ్గిందని జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వ్యక్తిని ఇక్కడికి తీసుకొచ్చారంటూ ఆయన వ్యవహారశైలిపై అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ వాళ్లకు బుద్ధి, జ్ఞానం ఉండవంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. కిందిస్థాయి సిబ్బంది అయిన కానిస్టేబుళ్లు, ఎస్సైలు, సీఐలను చూసి ఏఎస్పీ చాలా విషయాలు నేర్చుకోవాలని జేసీ హితవు పలికారు. గత ఐదేళ్ల పాలనలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల వల్ల పోలీస్ వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వరలో పోస్టింగ్‌లు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భర్తీ చేసిన 6 వేల పోలీసు ఉద్యోగాలకు త్వర లోనే పోస్టింగులు ఇవ్వనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. పోలీ సు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పోలీసు నియామకాల ఆవశ్యకత ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు.గత ఐదేళ్ల పాలనలో పోలీసు శాఖలో నియామకాలు చేపట్టలేదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసిందని, వీరికి త్వరలోనే నియామక పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అనేక పోలీస్ స్టేషన్లు, క్వార్టర్ల పరిస్థితి బాగోలేదని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వాటి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు. పోలీసులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం

కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ డీఏ మంజూరు చేశామని గుర్తుచేశారు. అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడుతూ, వారి సేవలను స్మరించుకున్నారు.

# రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యానించారు.ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు.ఈ దీపావళి చాలా ప్రత్యేకమైనదని ప్రధాని అభివర్ణించారు. దేశంలోని మారుమూల జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో తొలిసారిగా దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో అట్టుడికిన ఈ ప్రాంతాలు ఇప్పుడు పూర్తిగా ప్రశాంతంగా మారాయని అన్నారు. హింసా మార్గాన్ని వీడిన ఎందరో మన రాజ్యాంగంపై విశ్వాసంతో అభివృద్ధి స్రవంతిలో కలుస్తున్నారని, ఇది దేశానికి గొప్ప విజయమని మోదీ పేర్కొన్నారు.ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంస్కరణలను కూడా మోదీ ప్రస్తావించారు. నవరాత్రుల తొలి రోజు నుంచే తగ్గిన జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని, 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ద్వారా ప్రజలు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. పలు సంక్షోభాలతో ప్రపంచం అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. సమీప భవిష్యత్తులోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించి, 'ఇది స్వదేశీ!' అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తిని పెంపొందించాలని,

అన్ని భాషలను గౌరవించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకుని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు.ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినప్పుడు దాని కాంతి తగ్గదని, ఇంకా పెరుగుతుందని దీపావళి మనకు నేర్పుతుందని మోదీ అన్నారు. అదే స్ఫూర్తితో సమాజంలో సామరస్యం, సహకారం, సానుకూలత అనే దీపాలను వెలిగిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి యూఏఈలో సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించడమే అజెండాగా ఆయన బుధవారం నుంచి మూడు రోజుల పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబుతో పాటు మంత్రులు, కీలక శాఖల ఉన్నతాధికారులతో కూడిన ఉన్నతస్థాయి బృందం కూడా పాల్గొంటుంది.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న విశాఖపట్నం భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్) వచ్చే నెల 14, 15 తేదీల్లో జరగనుంది. ఈ సదస్సుకు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడం కూడా ఈ పర్యటనలో కీలక ఉద్దేశం. బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి చంద్రబాబు బృందం దుబాయ్‌కు బయల్దేరి వెళుతుంది. ఈ మూడు రోజుల్లో సీఎం పలువురు పారిశ్రామికవేత్తలు, యూఏఈ ప్రభుత్వ ప్రతినిధులతో ముఖాముఖి సమావేశాల్లో పాల్గొంటారు. ఇప్పటికే ప్రభుత్వం సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో రోడ్ షోలు నిర్వహించి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకునే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.

పర్యటనలో భాగంగా తొలిరోజైన అక్టోబర్ 22న చంద్రబాబు ఐదు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్‌వరల్డ్ గ్రూప్, లూలూ గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ వంటి దిగ్గజ సంస్థల యాజమాన్యాలతో ఆయన చర్చలు జరుపుతారు. ముఖ్యంగా ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, పోర్టులు, షిప్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. దీనితో పాటు దుబాయ్‌లో సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) నిర్వహించే రోడ్ షోలో కూడా సీఎం పాల్గొంటారు.పర్యటన చివరి రోజున ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా (ప్రవాసాంధ్రులు) సమావేశంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎం కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఏపీ ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొంటున్నారు.

# పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది

- మొదటి పేజి తరువాయి

పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు.రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు

సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ నేరగాళ్ల కంటే ప్రమాదకరం. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం, జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహ దహనం వంటి ఘటనల్లో వాస్తవాలను దాచిపెట్టి, మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు.

**టెక్నాలజీతో నేరాల కట్టడి**

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖను సాంకేతికంగా బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "నేరగాళ్లు అప్‌డేట్ అవుతుంటే, వారిని పట్టుకోవడానికి పోలీసులు మరింత అప్‌డేట్‌గా ఉండాలి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తుంది. డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్ వంటి టెక్నాలజీని వినియోగించి నేరాలను ఛేదిస్తున్నారు. అడవుల్లో గంజాయి తోటలను, ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో ఏపీ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు.

**పోలీసు కుటుంబాలకు ప్రభుత్వ అండ**

పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ

బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరును క్యాసినో అడ్డాగా మార్చారు

# రాచమల్లు సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పట్టణంలో క్యాసినో, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి జూద క్రీడలు విచ్చలవిడిగా సాగుతున్నాయని ఆయన విమర్శించారు.ఈ అక్రమ కార్యకలాపాలను టీడీపీకి చెందిన కీలక నాయకులే స్వయంగా నిర్వహిస్తున్నారని రాచమల్లు ఆరోపించారు. గోవాలో క్యాసినోలు నడిపే వారే ఇక్కడ కూడా ఈ దందాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23, 24, 25 తేదీలలో జూదం కోసం కడప నుంచి హైదరాబాద్ మీదుగా గోవాకు వెళ్లేందుకు ఇండిగో విమానంలో నిర్వాహకులు టికెట్లు కూడా బుక్ చేసుకున్నారని ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. పట్టణంలో గంజాయి అమ్మకాలు పెరిగిపోయి యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమాలతో పాటు, ప్రొద్దుటూరు కేంద్రంగా కొందరు టీడీపీ కౌన్సిలర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని, నకిలీ మద్యం కూడా విరివిగా విక్రయిస్తున్నారని రాచమల్లు ఆరోపించారు. "పేద ప్రజల రక్తాన్ని టీడీపీ నేతలు పీల్చేస్తున్నారు. ఈ అక్రమాలన్నీ పోలీసులకు తెలిసినా ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నారు" అని ఆయన అన్నారు.యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ కార్యకలాపాలను తక్షణమే ఆపాలని టీడీపీ నాయకులను డిమాండ్ చేశారు. జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ అయినా ఈ అక్రమాలపై దృష్టి సారించి, వాటిని అరికడతారని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రొద్దుటూరులో శాంతిభద్రతలను కాపాడాలని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు.

# ఏపీకి గూగుల్ రాకపై తమిళనాట రాజకీయ రగడ...

- మొదటి పేజి తరువాయి

భారీ పెట్టుబడి రావడంపై తమిళనాడులో తీవ్ర చర్చ జరుగుతోంది. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తమిళనాడులోని మధురైలో జన్మించారని, అలాంటి తమిళ మూలాలున్న వ్యక్తి నేతృత్వంలోని సంస్థ నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం విఫలమైందని అన్నాడీఎంకే తీవ్రంగా ఆరోపిస్తోంది. ఈ అంశాన్ని అస్త్రంగా చేసుకుని డీఎంకే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇరు పార్టీల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ వాగ్వాదానికి సంబంధించిన వీడియోను నారా లోకేశ్ తన పోస్టులో పంచుకున్నారు.

ఈ సందర్భంగా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. సుందర్ పిచాయ్ ఆంధ్రప్రదేశ్‌ను కాదు, పెట్టుబడుల కేంద్రంగా భారత్‌ను ఎంచుకున్నారని ఒక్క మాటలో తేల్చేశారు. "%ఎజు జనూరాజు దీనా=ూు%" (ఆయన భారత్‌ను ఎంచుకున్నారు) అంటూ తన పోస్టుకు వ్యాఖ్యను జోడించారు. ఈ ట్వీట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఎందుకు మీకీ కొట్లాట... ఆయన డేటా సెంటర్ పెడుతోంది భారత్ లోనేగా అని అర్థం వచ్చేలా... లోకేశ్ పేర్కొన్నారు. ఈ పెట్టుబడిని కేవలం ఒక రాష్ట్రానికి పరిమితం చేయకుండా, దేశ విజయంగా చూడాలన్న సందేశాన్ని లోకేశ్ తన పోస్ట్ ద్వారా తెలియజేశారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం, గూగుల్ సంస్థ విశాఖపట్నంలో తన డేటా సెంటర్, ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. రాబోయే ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 1.33 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖ నగరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా మారుతుందని ఏపీ ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# ఆస్ట్రేలియా పర్యటనలో నారా లోకేశ్ చొరవ...

- మొదటి పేజి తరువాయి

వైట్ స్పాట్ వైరస్ కారణంగా మన రొయ్యలపై ఉన్న అడ్డంకులు ఈ నిర్ణయంతో తొలగిపోయాయి. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ శుభవార్తను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.ఈ పరిణామంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "భారత రొయ్యల దిగుమతికి తొలిసారిగా ఆమోదం లభించింది. ఇందుకు విశేషంగా కృషి చేసిన భారత, ఆస్ట్రేలియా ప్రభుత్వాలకు మా ప్రగాఢ కృతజ్ఞతలు" అని ఆయన తెలిపారు. కేవలం ఒకే మార్కెట్‌పై ఆధారపడకుండా, నూతన మార్కెట్లను అన్వేషించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.తన పర్యటనలో భాగంగా, సముద్ర ఉత్పత్తుల వాణిజ్యంపై ఆస్ట్రేలియాతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు లోకేశ్ చర్చలు జరుపుతున్నారు. సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (%ూ×ూ%) సీఈఓ వెరోనికా పాపకోస్టా, ఎంగేజ్‌మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్హెర్‌లతో ఆయన సమావేశమయ్యారు. సుస్థిర ఆక్వాకల్చర్, వాణిజ్య అవకాశాలపై వారితో చర్చించారు. "భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 60 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఈ ఎగుమతుల విలువ 7.4 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 66,000 కోట్లు)" అని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.'గ్రేట్ ఆస్ట్రేలియన్ సీఫుడ్' పేరుతో సొంత బ్రాండ్‌ను సృష్టించి, తమ ఉత్పత్తులను ప్రీమియం మార్కెట్‌కు తీసుకెళ్లిన ఆస్ట్రేలియా విధానం తనను ఆకట్టుకుందని లోకేశ్ అన్నారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని, ఏపీ సీఫుడ్ పరిశ్రమకు అవసరమైన మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కాగా, అమెరికా సుంకాల వల్ల ఏపీలోని ఆక్వా రంగం సుమారు రూ. 25,000 కోట్ల నష్టాలను చవిచూసిందని, 50 శాతం ఎగుమతి ఆర్డర్లు రద్దయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెలలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆయన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్‌లకు లేఖలు రాశారు. అమెరికాపై ఆధారపడకుండా యూరోపియన్ యూనియన్, దక్షిణ కొరియా, సౌదీ అరేబియా వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా తీసుకున్న తాజా నిర్ణయం ఆక్వా రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు



# జలాల మధ్య జీవనం సాగిస్తూ పండుగకు దూరమైన గిరిజనులు...



**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 21**

రెక్కాడితే గాని డొక్కాడని శ్రమజీవులు వారు కూలీ నాలి వారి జీవనాధారం అలాంటి బడుగు వర్గాల ప్రజలు ఏ చిన్న సమస్య వచ్చినా పస్తులు ఉండాల్సిన పరిస్థితి అలాంటి శ్రమజీవుల దీనగాధను అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ వారి సమస్యను పరిష్కరించిన దాకాలు లేకపోవడంతో ఏ నాయకుడికి మొరపెట్టుకున్నా ఎవరికి విన్నవిచ్చిన మా బాధలు తీర్చే నాధుడే లేడు అంటూ తమ ఆవేదన వెలగక్కిన గిరిజనులు.. వివరాల్లోకెళ్తే తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం అర్ధ మాల పంచాయతీలోని ఆర్లపాడు గ్రామంలో 50 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. వీరు నిత్యం కుటుంబ సమేతంగా కూలి పనులకు వెళితే గాని కడుపు నిండని పరిస్థితి అలాంటి పరిస్థితుల్లో గత కొన్ని రోజులుగా వర్షాలు తీవ్రంగా కురుస్తుండడంతో వీధులు జలమయమై చెరువులను తలపించే పరిస్థితి నెలకొంది. వీరికి ప్రభుత్వం నిర్మించిన పక్కా గృహాలు చాలా సంవత్సరాల క్రితం కావడం వీధులు ఎత్తు పెరగడం వల్ల ఏ చిన్న పాటి వర్షం కురిసిన ఇళ్లల్లోకి పూర్తి గా వర్షపు నీటితో నిండిపోతున్నాయి. వారికి ఉన్న కొద్దిపాటి వస్తువులు మరియు నిత్యావసర వస్తువులు జలమైపోతున్నాయి. రాత్రి కూడా పగలు లాగా నీటిలోనే నిద్రలేని పరిస్థితిలో ఆ గిరిజన కుటుంబాలు జీవనం సాగించాల్సిన పరిస్థితి గత రెండు రోజులుగా దీపావళి పండుగ చుట్టుపక్క గ్రామాల వారు జరుపుకుంటున్న ఆ కుటుంబంలో మాత్రం గత కొద్ది రోజులుగా "పోయే రాజేయలేని నీ పరిస్థితి " పిల్లలతో పాటు పస్తులు ఉంటున్నామని ప్రభుత్వం గానీ, అధికారులు గానీ ఎవరు తమవైపు కన్నెత్తి చూడటం లేదని తమ ఆకలి బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వారు చెప్పే మాటలు మానవత్వం ఉన్న ఏ వ్యక్తిని అయినా కదిలించక మానదు కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏ విధంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తారో వేచి చూద్దాం...

# వరద హెచ్చరిక

## కోవూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**– ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోండి**

**– జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గారితో ఫోను లో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**

**బుచ్చిరెడ్డిపాలెం. పెన్ పవర్ అక్టోబర్. 21**

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమశిల నుంచి వరద వచ్చే ప్రమాదం పొంచి ఉన్న తరుణంలో పెన్నా తీరం వెంట ఉన్న కోవూరు నియోజకవర్గ ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గారితో ఫోన్లో ఆమె మాట్లాడారు. ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆమె చర్చించారు. పెన్నా పొర్లుకట్టలు పలుచోట్ల బలహీనంగా ఉన్నాయని, కట్టల వెంట ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వరద ముప్పు నుంచి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు కూడా వరద, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న తరుణంలో లోతట్టు, తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వోలు, విఆర్వోలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు. తీర



ప్రాంతాల్లో గంటకు 45-65 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# వి.ఎస్.యూ మహిళా హాస్టల్‌లో తాత్కాలిక విద్యుత్ అంతరాయం

**వీసీ తక్షణ చర్యలతో పునరుద్ధరణ.**



**వెంకటాచలం, (పెన్ పవర్) అక్టోబర్ 21**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మహిళల వసతి గృహానికి ట్రాన్స్‌ఫార్మర్ నుండి వచ్చే మెయిన్ లైన్ వాతావరణ ప్రతికూలతల కారణంగా దెబ్బతినడం వలన తాత్కాలికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే, విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు హాస్టల్‌ను సందర్శించి, పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. కొద్ది గంటల్లోనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా సాంకేతిక విభాగం సహకారంతో సమర్థవంతమైన చర్యలు తీసుకున్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థుల భద్రత, దైనందిన విద్యా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా విశ్వవిద్యాలయం చురుకైన చర్యలు తీసుకోవడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్. విజయ , హాస్టల్ వార్డెన్లు ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించి అవసరమైన సహకారం అందించారు. వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ..... విశ్వవిద్యాలయం విద్యార్థుల సంక్షేమాన్ని మొదటి ప్రాధాన్యంగా భావిస్తుంది.

అనుకోని సమస్యలు వచ్చినప్పుడు వాటి పరిష్కారం కోసం వేగవంతమైన చర్యలను చేపట్టడమే కాకుండా, ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలపై కూడా దృష్టి సారిస్తున్నాము. మహిళా హాస్టళ్ల భద్రత, సదుపాయాల విస్తరణ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం కోసం విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంది," అని తెలిపారు. అలాగే రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ..... విద్యార్థుల వసతి మరియు భద్రత విషయాల్లో ఎలాంటి రాజీ ఉండదు. సమస్యను తక్షణమే పరిష్కరించడంలో సంబంధిత విభాగాలు సమయోచితంగా స్పందించడం అభినందనీయం. హాస్టల్ సదుపాయాల మెరుగుదలకు పరిపాలన వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మౌన నిరాహార దీక్ష చేస్తున్న వేడం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు







**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 21 :**

వేడాం గ్రామం పెద్ద మిట్టకండ్రిగ వేదాం ఎంపీపీ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు శ్రీకాళహస్తి పట్నంలోని ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాల ప్రాంగణంలో మౌన నిరాహార దీక్ష చేశారు. వాన సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి నిరాహార దీక్ష కొనసాగించారు. ముందుగా గ్రామంలోని స్కూల్ కు తాళాలు వేసి దీక్షలో కూర్చున్నారు. తక్షణం శ్రీకాళహస్తి ఎంపీడీవో పెంచల శ్యామ్ మరియు ఎంఈఓ బాలయ్య , స్పందించి గ్రామ ప్రజల నుంచి అర్జీని స్వీకరించి సంబంధిత అధికారులకు తెలుపుతామని, రెండు రోజులు సమయం తీసుకొని వారికి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ... పెద్దమిట్ట కండ్రిగ గ్రామంలోని ఎంపీపీ స్కూల్ ను సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నమీట్ట కండ్రిగ స్కూల్ కు విలీనం చేశారు, కానీ చిన్నపిల్లలు ఈ ఊరు నుంచి ఆ ఊరు స్కూల్ కి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు, అలాగే వర్షాకాలంలో వాగులు, వంకలు పొంగుతున్న సమయంలో చాలా అవస్థలు పడుతున్నారని, తల్లిదండ్రులు నిరాహార దీక్ష చేస్తున్నమని తెలిపారు . అలాగే పై సమస్యపై ఎన్నోసార్లు ఉన్నతాధికార దృష్టికి తీసుకువచ్చిన ఎవరు స్పందించడం లేదు మరియు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు,అర్జీ ఇచ్చిన తర్వాత, వారు కూడా కలెక్టర్, మాట్లాడి సమస్యను వివరించారు. అయినా కూడా అధికారులు స్పందించలేదు. దయచేసి మా బాధను పట్టించుకోవాలని మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరినారు. పై కార్యక్రమంలో గ్రామ ప్రజలు దేవా రెడ్డి, మనోహర్ ,బాబుజి, అంజి ,సుబ్రహ్మణ్యం ,మురగ రోసి రెడ్డి, కృష్ణ ....మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకూ అందుబాటులో యూరియా

**శాస్త్రవేత్తల సూచన మేరకు పరిమితంగా వాడాలి.**

**కూటమి పాలనలో వ్యవసాయ శాఖకు పూర్వవైభవం –సర్వేపల్లి శాసనసభలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**



**వెంకటాచలం, (పెన్ పవర్) అక్టోబర్ 21**

వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు యూరియా కార్డులు అందజేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఒక్కో ఎకరాకు 3 బస్తాల చొప్పున రైతులకు యూరియా అందజేస్తాం.యూరియాను మితిమీరి వినియోగించవద్దని శాస్త్రవేత్తలు చేస్తున్న సూచనలను రైతులు పరిగణనలోకి తీసుకోవాలి రాజకీయాలకు అతీతంగా వీఏఏల ద్వారా ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటాం. తోడేరు రెడ్డి సేద్యం చేస్తుంటే...ఆయనకు సైతం ఇస్తాం. కాకపోతే ఊళ్లో వాళ్ల పొలాలకు కాకుండా సొంత భూములకు తీసుకోవాలని ఆయనకు సూచిస్తున్నాం .పట్టా భూములతో పాటు అసైన్డ్, సీజేఎస్ఎఫ్, అనాధీన భూములతో పాటు చెరువుల కింద సాగు చేసుకుంటున్న రైతులకు కూడా యూరియా అందిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవసాయ శాఖ గాడిన పడింది. రైతుల విషయంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు మేం ముందుంటాం . సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 297 మంది రైతులకు రూ. 2.42 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందజేశాం..ఇందులో రూ. 1.35 కోట్ల సబ్సిడీ లభించింది. వ్యవసాయ శాఖ పూర్వవైభవం సంతరించుకుంటోంది..2014-19 మధ్య అందిన పథకాలు తిరిగి ప్రారంభమయ్యాయి .అప్పట్లో వ్యవసాయ పథకాల అమలులో ఏపీ జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిచింది...వైసీపీ పాలనలో అన్నీ మూలనపడ్డాయి. సోమిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా రెండేళ్లలో 23 వేల 500 రైతు రథాలు అందిస్తే,,ఆ తర్వాత ఆ ఊసే లేదు. వ్యవసాయ యాంత్రీకరణకు ఏడాదిలో రూ. 650 కోట్లు ఖర్చుపెట్టి చరిత్ర సృష్టించాం. మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి 2017-18లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఒక్కొక్కటి రూ. 9.80 లక్షల విలువైన 13 డ్రోన్లను రైతులకు 80 శాతం సబ్సిడీపై అందించాం. మొదటి పంట విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం..కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు విషయంలో రాజీ ప్రసక్తే లేదు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు.



# భారీ వర్షాల పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎమ్మెల్యే బొజ్జల





**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 21 :**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంటల కోతలు చేయరాదని, కల్లాలలో ఉన్న పంటలు కాపాడుకోవడానికి టార్పాలిన్ పట్టాలతో సిద్ధంగా ఉండాలన్నారు.కూటమి నాయకుల అధికారులు,గ్రామ వార్డు,సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, భారీ వర్షాల కారణంగా చెరువులు,నీటి కుంటలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున అటువంటి అవకాశం ఉన్న ప్రాంతాలను ప్రజలు,అధికారులు గుర్తించి ముందుగానే ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పిలునిచ్చారు.

# కూలిన కోర్టు ప్రహరీ గోడ- బాధితులకు బాసటగా : బొజ్జల







**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 21 :**
శ్రీకాళహస్తి పట్టణ పరిసర ప్రాంతాల్లో గత 3 రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని కోర్టు వద్ద గల కర్మ క్రియల మండపం పక్కన ఉన్నటువంటి చెంబేడు కాలవ వద్ద ఆనుకుని ఉన్న 30 అడుగుల కోర్టు ప్రహరీ గోడ కూలిపోవడం జరిగింది, అక్కడ నివసిస్తున్నటువంటి రెండు ఇల్లు పూర్తిగా ధ్వంసం అవ్వడం జరిగింది,నిర్వాసితులకు భరోసా కల్పించే దిశగా స్థానిక శాసనసభ్యులు “బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి” వారి సతీమణి “బొజ్జల రిషితా రెడ్డి” పై విషయాన్ని చేరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది, వెంటనే వారు స్పందిస్తూ రెవెన్యూ అధికారులను, సచివాలయ సిబ్బందిని, మున్సిపల్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి వారికి తగిన సూచనలు ఇస్తూ వారికి కావాల్సినటువంటి మౌలిక వసతులను కల్పించాలని అదేవిధంగా కూలిపోయినటువంటి ఇళ్లకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఇల్లు కూలిపోయినటువంటి నిర్వాసితులకు దగ్గరలో ఉన్నటువంటి సచివాలయంలో మౌలిక వసతులు కల్పించి వారిని అక్కడికి పంపించి ఆదుకోవాలని ఆదేశించడం జరిగింది, పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, మహేష్, కోరా రాకేష్, %ఖఆ% సీను, నవీన్, కిషోర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి.. ఎమ్మెల్యే డాక్టర్ పాశం





**గూడూరు, పెన్ పవర్ అక్టోబర్,21**
ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించేందుకు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించిన గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఇంటివద్దకు వచ్చిన పలు సమస్యలతో కూడిన ప్రజలను కలసి, వారి సమస్యలను ఆత్మీయంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ తాను కృషి చేస్తానని, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

## ఏఏఓ అబ్దుల్ కలాం ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్



**గూడూరు,పెన్ పవర్, అక్టోబర్,21**
ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొని గూడూరు 1 టౌన్ పరిధిలోని మసీద్ వీధిలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తిరుపతి జిల్లా అసిస్టెంట్ ఆడిటింగ్ ఆఫీసర్ అబ్దుల్ కలాం ను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపాటు పార్టీ నాయకులు అబ్దుల్ రహీం,మూర్తుజ,నాజర్,సి ఐ శేఖర్ బాబు,చంద్ర మౌళి,వేగూరు రాజేంద్ర ప్రసాద్,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## గూడూరు 1వ పట్టణ ఎస్ఐగా ఎం.మనోజ్ కుమార్



**గూడూరు,పెన్ పవర్,అక్టోబర్ 21:**
గూడూరు 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కి కొత్త సబ్‌ఇన్స్పెక్టర్‌గా ఎం. మనోజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.
పట్టణంలోని రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారంతో గూడూరు పట్టణాన్ని క్రమశిక్షణతో కూడిన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎస్ఐ మనోజ్ కుమార్ పేర్కొన్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా చర్యలు చేపట్టాలి..



**నాయుడుపేట, పెన్ పవర్, అక్టోబర్ 21**
నాయుడుపేట మండలంలో కురుస్తున్న భారీ వర్షాలుకు గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని డి ఎల్ డో ఓ జాలిరెడ్డి, ఎంపిడిఓ కె. సురేష్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వ ఎనలేని ప్రాధాన్యత : మాజీమంత్రి ప్రత్తిపాటి.

**వైసీపీ సానుభూతిపరులు, కార్యకర్తలకు కూడా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే : ప్రత్తిపాటి**

**31 మంది లబ్ధిదారులకు రూ.18లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 21:**
చిలకలూరిపేట: సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో కూటమిప్రభుత్వం ప్రజారోగ్యానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందనే సత్యాన్ని వైసీపీకార్యకర్తలు కూడా గ్రహించారని, తమ అనారోగ్య సమస్యల్ని సోషల్ మీడియా ద్వారా మంత్రి లోకేశ్ కు తెలియచేయడమే అందుకు నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు, నాదెండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అర్హులైన 31 మందికి రూ.17.68 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. తన పాలనలో రాష్ట్ర వైద్యరంగాన్ని కేవలం ఆదాయవనరుగా చూసిన జగన్, పేదల ఆరోగ్య రక్షణ విస్మరించి వారి ప్రాణాలతో ఆటలాడాడని, వేలకోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్ పెట్టాడన్నారు. ప్రజారోగ్యాన్ని రక్షించే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా సకాలంలో రాష్ట్ర వాటా చెల్లించకుండా ప్రజారోగ్యాన్ని గాల్లో దీపంగా మార్చాడన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కు ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వని జగన్.. నేడు మెడికల్ కాలేజీలు తానే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త



నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పోపూరి వెంకయ్య, రాఘవయ్య, వెంకట రత్తయ్య, నాగేశ్వరరావు, గుర్రం స్వాములు టీడీపీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారు

**అతనికి సమాజంలో తిరిగే నైతికత లేదు**

**మీడియాతో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 21**
నరసరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఒక మానవ మృగం అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ (వైసీపీ) గుండాలు రాష్ట్రవ్యాప్తంగా హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల జరిగిన కాటికాపరి ఇఫ్రాన్ హత్య వెనక గోపిరెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. అరవింద బాబు మాట్లాడుతూ, నరసరావుపేట నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను గోపిరెడ్డి బెదిరిస్తున్నారని, రౌడీల చేత హత్యా రాజకీయాలు సాగిస్తున్నారని ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం (అక్టోబర్ 17, 2025) ఎస్సీ కాలనీకి చెందిన కాటికాపరి గాడిపర్తి ఇఫ్రాన్ (31)ను అతి దారుణంగా హత్య చేశారని, ఇది వైసీపీ గుండాల పనేనని ఆయన పేర్కొన్నారు. స్వర్గపురి-2లో గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి హత్య చేసిన ఈ ఘటన వెనక మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఉన్నారని ఆరోపించారు. క్రిస్టియన్ పాలెంలో ఇఫ్రాన్ కుటుంబ సభ్యులపై గతంలో ఖాదర్, ఎజ్రా, మంగపతి రెడ్డి లు గోపిరెడ్డి సహకారంతో దాడి చేశారని, గత ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌లో కూర్చోకుండా దాడులు చేశారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా రొంపిచర్ల మండలం మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డిని 2023 ఫిబ్రవరి 2న తుపాకీతో కాల్చి చంపారని, దీని వెనక కూడా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని అరవింద బాబు ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ హత్యగా అరవింద బాబు అభివర్ణించారు. అలాగే, రంగారెడ్డి పాలెంలో పాదయాత్ర వెంకటేశ్వర రెడ్డిపై వైసీపీ గుండాలు దాడి చేసి, ఆయన ఊరు వదిలి పారిపోయారని ఆయన పేర్కొన్నారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామంలో గోపిరెడ్డి కావాలని గొడవలు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మానవ విలువలు లేని మానవ మృగం మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అని, అతనికి సభ్య సమాజంలో తిరిగే నైతికత లేదని అరవింద బాబు తీవ్ర విమర్శలు చేశారు. గోపిరెడ్డి అంటేనే గొడ్డలి పోటు అని, వైఎస్ వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికినట్టు ఇఫ్రాన్‌ను కూడా అదే విధంగా హతమార్చారని ఆయన ఆరోపించారు. వైసీపీ పార్టీ అంటేనే హత్యా రాజకీయాల పార్టీ అని తీవ్ర విమర్శలు చేశారు.

# కమేమొరేషన్ డే కార్యక్రమంలో..కత్తెర హెని క్రిస్టినా

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 21**
గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్. కత్తెర హెని క్రిస్టినా. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీఎస్పీ కార్యాలయం , మంగళగిరిలో నిర్వహించిన.కమేమొరేషన్ డే కార్యక్రమంలో. పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు హోం శాఖ మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంలో కత్తెర హెనీ క్రిస్టినా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బంది త్యాగం, ధైర్యం, సేవా భావం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.



## గ్యాస్ సిలిండ్ లారీ ఢీకొని మూడు గేదెలు మృత్యువాత...






**సీతారాంపురం పెన్ పవర్‌ఉఅక్టోబర్ 21**
సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఇండేన్ గ్యాస్ సిలిండర్ లారీ ఢీకొని మూడు గేదెలు మృతి చెందాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సీతారామపురం లోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద నుంచి ఉదయగిరికి బయలుదేరిన సిలిండర్ల లారీ మార్గమధ్యంలోని పోలంగారిపల్లి గ్రామ జాతీయ రహదారి పై ఎదురుగా వస్తున్న మూడు గేదెలను ఢీకొట్టింది. ఈ ఘటనలో మూడు గేదెలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.1.40 లక్షలు ఉంటుందని బాధితులు వాపోతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తుండంతో ప్రజలను అప్రమత్తం చేసిన ఎస్ ఐ కె. నాగరాజు





**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 21**
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో కలవకూరు వద్ద కాజువే పై స్వర్ణముఖి నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో అక్కడ గ్రామస్తులను పెళ్లకూరు ఎస్ ఐ కె.నాగరాజు అప్రమత్తం చేశారు. కాజువే పై రాకపోకలు సాగించకుండా ముళ్ళకంపను అడ్డుగా వేసి అక్కడి గ్రామస్తులకు తగు జాగ్రత్తలు సూచించారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**






**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 21**

పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం-2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పోలీస్ అమరవీరుల గురించి ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. వారు అమరవీరుల ప్రాణత్యాగాలను గుర్తుచేస్తూ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలు దేశ భద్రతకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు మన దేశ రక్షణలో అమరులు. వారి త్యాగాలు మనల్ని శాశ్వతంగా ప్రేరేపిస్తాయి. ఎండా, వానా, చలికాలాలో రాత్రి-పగలు అనే తేడా లేకుండా ప్రజల ప్రాణాల కోసం పోరాడిన వీరులకు మనం శాశ్వత నివాళులు అర్పించాలి. వారి త్యాగాలు మన సమాజంలో శాంతి, భద్రతను బలోపేతం చేస్తాయి. ప్రతి పౌరుడూ వారి ఆదర్శాలను అనుసరించి, దేశ సేవలో పాల్గొనాలి అని అన్నారు. అనంతరం, పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ప్రసంగిస్తూ పోలీస్ శాఖ దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తోంది. అమరవీరుల త్యాగాలు మనల్ని బలపరుస్తాయి. ఈ దినోత్సవం ద్వారా వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను, అని అన్నారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లను అందరూ అర్థం చేసుకోవాలి. అమరవీరుల స్ఫూర్తితో మనం ముందుకు సాగాలి, అని పిలుపునిచ్చారు.

## నకిలీ బంగారం అమ్మి, మోసం చేసిన ఇద్దరు కర్ణాటక వ్యక్తులు అరెస్ట్...





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 21**

రాంగ్ కాల్ చేసి, గుంటూరుకు చెందిన భార్య, భర్తలను నమ్మించి నకిలీ బంగారం విక్రయించిన ఐదు మంది నిందితుల ముఠా. రాంగ్ కాల్ చేసి, గుంటూరుకు చెందిన భార్య, భర్తలను నమ్మించి నకిలీ బంగారం విక్రయించిన ఐదు మంది నిందితుల ముఠా. రాగి - జింక్ మిశ్రమంతో కూడిన అర కేజీ నకిలీ బంగారు ముక్కలను ఇచ్చి రూ. 12,00,000/- నగదు కాజేసిన వైనం. గుంటూరుకే చెందిన మరొక జంటను మోసం చేయడానికి ప్రయత్నించే క్రమంలో ముఠాలోనీ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి అరండల్ పేట పోలీసులు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ెస్ట్ డీఎస్పీ అరవింద్ పర్యవేక్షణలో అరండల్ పేట సీఐ శ్రీ ఆరోగ్య రాజు , ఎస్సై సుబ్బారావు మరియు పోలీస్ సిబ్బందితో బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టినారు. ఎస్పీ ఆదేశాల మేరకు గుంటూరు వెస్ట్ డిఎస్పి కార్యాలయంలో నిందితులను అరెస్టు చూపించి, తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు తరలించడం జరుగుతుందని, మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని వెస్ట్ డిఎస్పీ వెల్లడించడం జరిగింది. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన అరండల్ పేట సీఐ ఆరోగ్య రాజు ని, ఎస్ఐ ఎం.సుబ్బారావు ని, మరియు కానిస్టేబుళ్లు డేవిడ్, ఉమామహేశ్వరరావు లను వెస్ట్ డీఎస్పీ అభినందించడం జరిగింది.

# పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం గర్వకారణం

**- రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర**

**- కృష్ణాజిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**











**మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్ 21**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, ఐఏఎస్, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపిఎస్, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు దేశవ్యాప్తంగా విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన జిల్లా పోలీసు అధికారులు. మన నేటి కోసం తమ రేపటిని త్యాగం చేసి,ప్రజల ధన,మాన, ప్రాణ సంరక్షణ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పిస్తూ ఈరోజు జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, ఐఏఎస్, ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ , ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు హాజరయ్యారు. మొదటగా పెరేడ్ కమాండర్ రాఘవయ్య ముఖ్య అతిథులు, గౌరవ అతిథులకు గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీస్ సిబ్బంది కి సంబంధించిన పేర్లను పుస్తక్ టోలి తో కిరణ్ గారు గౌరవంగా తీసుకువచ్చి మంత్రిగారికి అందజేయగా, ఆ పుస్తకాన్ని ఆవిష్కరించి తదుపరి ఎస్పీ ద్వారా అడిషనల్ ఎస్పీ శ్రీ బి. సత్యనారాయణ కి అందజేశారు.

మంత్రి మాట్లాడుతూ...

ప్రజల ధన, మాన ,ప్రాణరక్షణకు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడానికి ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మన నేటి నిశ్చింత జీవితం అమరవీరుల అవిశ్రాంత త్యాగఫలం. నిరంతరం అసాంఘిక శక్తులతో పోరాడుతూ , సమ సమాజ నిర్మాణానికి అహర్నిశలు పాటుపడుతూ ఎంతోమంది పోలీసులు అమరులవుతున్నారు. దేశ సమగ్రత రక్షణ నిలబడుతుందని అంటే దేశ రక్షణలో బోర్డర్లో ఉన్న సైనికులు, అంతర్గతంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ వారి వల్లే సాధ్యం. పోలీస్ వ్యవస్థ లేకుంటే పరిస్థితి ఎలా ఉంటుందనేది ఊహించడం కష్టం. అలాంటి పోలీసులు విధి నిర్వహణలో కష్టనష్టాలను ఓడ్చి, ప్రపంచమంతా నిద్రపోయినా, కునుకు కూడా వేయకుండా ప్రజలను, శాంతి భద్రతలను కంటికి రెప్పల కాపాడుతున్న పోలీస్ సిబ్బందికి అభివందనాలు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీస్ వారి రక్షణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది. అలాగే పోలీస్ వెల్ఫేర్ కోసం లక్ష రూపాయలను అందజేస్తున్నట్లు తెలియజేశారు.

కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ...

మన దేశ ప్రగతికి, అభ్యున్నతికి ప్రాణాలర్పించిన ప్రతి పోలీస్ అమరవీరులకు శిరస్సు వంచి అంజలి ఘటిస్తున్నాం. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే శాంతి భద్రతల పరిరక్షణ కీలకం. వాటిని సక్రమంగా నిర్వహించే పోలీస్ యొక్క కాంట్రిబ్యూషన్ చాలా గొప్పది. ఉగ్రవాదులు నక్సల్స్ యొక్క అణచివేతలో పోలీస్ వారి పాత్ర కీలకం గత సంవత్సరం నుంచి చూస్తే నక్సల్స్ యొక్క ప్రభావం తగ్గింది పోలీస్ అధికారుల సమక్షంలో అనేకమంది జనజీవన స్రవంతి లో కలవడం జరిగింది. ప్రజలంతా ఇంటి లోపల భద్రంగా ఉండాలి అని బయట ఎన్నో విపత్తులను అభివృద్ధి పోరాడి వారి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అప్పగిస్తున్న ప్రతి పోలీస్ వీరుడికి కర్తవ్యం నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారికి ఈరోజు నివాళులర్పించడం గర్వంగా ఉంది.

ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ...

ఈ రోజు మనం ఎంతో గంభీరతతో, గౌరవంతో పోలీస్ అమరవీరుల దినోత్సవంను నిర్వహిస్తున్నాం. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు : ఇది మన పోలీసు కుటుంబ ఆత్మగౌరవానికి, త్యాగానికి, ధైర్యానికి చిహ్నం. 1959 అక్టోబర్ 21న, లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద, మన దేశ పోలీస్ బలగానికి చెందిన 20 మంది జవాన్లు చైనా దళాల దాడికి ఎదురు నిలబడ్డారు. అందులో 10 మంది పోలీస్ సిబ్బంది దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించారు. ఆ త్యాగం జ్ఞాపకార్థం గానే మనం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవంను జరుపుకుంటున్నాం. ఇది మనకు కేవలం చరిత్ర కాదు, ప్రేరణ. ప్రజల కోసం, చట్టం కోసం, దేశ భద్రత కోసం తమ కుటుంబాలను, ప్రాణాలను త్యాగం చేసిన ఆ అమరవీరులు మనకు గర్వకారణం. మన రాష్ట్రంలోనూ, మన జిల్లాలోనూ, అనేక మంది పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు : ఉగ్రవాదులు, దొంగలు, నక్సల్స్, ప్రమాదాలు, మరియు విపత్తుల నుండి ప్రజలను రక్షించే క్రమంలో తమ జీవితం త్యాగం చేశారు. వారి కుటుంబాలు ఈరోజు మన ముందున్నాయి. వారి కళ్లలో గర్వం ఉన్నా, మనసులో శూన్యత కూడా ఉంది. అయినప్పటికీ, వారు, వారి పిల్లలు తమ భర్త, తండ్రి దేశ సేవలో ప్రాణాలు అర్పించారని గర్వంగా చెబుతున్నారు. మనమంతా పోలీస్ కుటుంబం సభ్యులముగా, వారి త్యాగం వృథా కాకుండా ఉండేలా పనిచేయడం మన బాధ్యత. ప్రజలకు న్యాయం, భద్రత, విశ్వాసం కల్పించడం మన ధర్మం.ఒక పోలీస్ అధికారి లేదా కానిస్టేబుల్ ఏ స్థాయిలో ఉన్నా, ఆయన చేసే సేవే ప్రజల కళ్లలో పోలీస్ శాఖకు గౌరవాన్ని తెస్తుంది. వారి యొక్క త్యాగానికి స్ఫూర్తిదాయకంగా ఈరోజు వారి త్యాగాలను స్మరించుకోవడం గర్వించదగిన అంశం. భౌతికంగా మన మధ్య వారు లేకున్నా మన హృదయంలో చిరస్మరణీయులుగా ఉంటారు. సరిహద్దులను కాపాడేది సైనికులు. అయితే, సమాజంలో అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షిస్తూ విధులు నిర్వర్తించే పోలీసుల యొక్క విధి నిర్వహణ క్లిష్ట తరం, కత్తి మీద సాముగా తయారయింది. మరొకసారి పోలీస్ శాఖ కోసం వారి ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. సాధారణంగా ఏదైనా పండుగలు సంతోషంతో జరుపుకుంటాం కానీ ఈరోజును మనసులో బాధను నింపుకొని, గర్వంతో కూడిన హృదయాలతో జరుపుకుంటాం. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిగారికి ప్రజా ప్రతినిధులకు కృష్ణా జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు అలాగే ఇంత చక్కని స్మృతి పేరేడ్ ను నిర్వహించిన పోలీస్ అధికారులకు సిబ్బందికి అభినందనలు. ఈ కార్యక్రమ సందర్భంగా పోలీస్ సంక్షేమ నిధికి 1,00,000/- రూపాయలను అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు కి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా నిర్వహించబడడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని ఎస్పీ తెలిపారు. అడిషనల్ ఎస్పీ దేశ వ్యాప్తంగా విధినిర్వాహణలో అమరులైన పోలీసు సిబ్బంది పేర్లను చదివి వినిపించగా, వారి గురించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదుపరి పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులను స్మరించుకుంటూ పూలదండలతో ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ప్రాణత్యాగాలను ప్రజలకు తెలిసేలా జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం నుంచి జిల్లా కోర్టు సెంటర్ వరకు నిర్వహించిన శాంతి ర్యాలిని మంత్రి, జిల్లా ఎస్పీ , ప్రజా ప్రతినిధులు పోలీసు అధికారులతో కలసి జండా ఊపి ప్రారంభించారు. సిబ్బంది అంతా ఎంతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని ప్రజలకు అమరవీరుల త్యాగాల గూర్చి తెలిసేలా అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

# నియోజకవర్గ అభివృద్ధి.. కొండవీడు కోటకు పూర్వవైభవం

## అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కొండవీడు కోట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపండి : మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**రూ.100 కోట్ల అంచనా వ్యయంతో కొండవీడు అభివృద్ధిపై రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందించిన ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 21:**

చిలకలూరిపేట : ప్రఖ్యాత చారిత్రక ప్రదేశమైన కొండవీడు కోటను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ఎనలేని మేలు కలుగుతుందని, టెంపుల్ టూరిజానికి మంచి కేంద్రబిందువు కాగలదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తెలియచేశారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి, నియోజకవర్గ మరియు కొండవీడుకోట అభివృద్ధిపై చర్చించారు. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో కొండవీడు అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలను పొందుపరిచిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటి, ముఖ్యమంత్రికి అందించారు. గతంలో కొండవీడు కోట అభివృద్ధిపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి తెలియచేసిన అంశాలను సీఎంకు వివరించిన ప్రత్తిపాటి.. పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం చేపట్టిన ఎస్.ఏ.ఎస్.సీ.ఐ, స్వదేశీ దర్శన్ పథకాల్లో కొండవీడు ప్రాజెక్ట్ ను చేర్చడంలో ప్రత్యేక చొరవచూపాలని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతికి చేరువలోఉన్న ప్రముఖ ప్రాంతమైన కొండవీడు ఎకో టూరిజం అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని చెప్పిన ప్రత్తిపాటి.. కోట ప్రాశస్త్యం.. వైభవం.. భౌగోళిక పరిస్థితులు.. అభివృద్ధి అవకాశాలను వివరిస్తూ రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చి, కొండవీడును అసాంఘిక కార్యకలపాల అడ్డాగా మార్చిందని, దానివల్ల కోట ప్రాశస్త్యం,వైభవం మసకబారిందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు. టీడీపీ హాయాంలో వేసిన ఘాట్ రోడ్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదని, వైసీపీహాయాంలో మొక్కుబడిగా ప్రారంభించిన పనులన్నీ కంపచెట్లు, రాళ్ల పాలయ్యాయని చెప్పారు. నియోజకవర్గ సమస్యల్ని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా రైతాంగానికి




మేలు చేసే ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపునకు సరిపడా నిధులు కేటాయించి, నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం పెంపునకు సహకరించాలని ప్రత్తిపాటి సీఎంను కోరారు. నీటి లభ్యతతో నియోజకవర్గంలో ఉద్యాన పంటల సాగుపెరిగి, ఆదాయం సమకూరి రైతాంగానికి మేలు జరుగుతుందని. ఈ అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. టిడ్కో గృహాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తయిందని, రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గృహ ప్రవేశాల వేడుక నాటికి సర్వహంగులతో నివాసాల్ని సిద్ధం చేస్తామని ప్రత్తిపాటి సీఎంకు తెలియచేశారు. కంపెనీల హామీతో గతేడాది నియోజకవర్గ రైతాంగం విరివిగా పొగాకు సాగు చేసిందని, ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్ల ప్రక్రియ వల్ల అందరికీ న్యాయం జరగలేదని, సమస్యను పరిశీలించి చిలకలూరిపేటసహా పొగాకు సాగు అయిన నియోజకవర్గ రైతాంగానికి న్యాయం చేయాలని ప్రత్తిపాటి ముఖ్యమంత్రిని కోరారు.

# లక్ష్మీపురంలో బోర్ల దందా బహిర్గతం!

**పంచాయతీ అనుమతులు లేకుండానే అక్రమంగా నీటి వ్యాపారం**

**- అధికారులు ఏమి చేస్తున్నారు?**



**వేటపాలెం,పెన్ పవర్,అక్టోబర్ 21**

వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలో చట్టవిరుద్ధంగా బోర్లు తవ్వి, భూగర్భ జల సంపదను దోచుకుంటున్న దందా తిరిగి మళ్లీ ముదురుతోంది. సక్రమ అనుమతులు లేకుండా కొందరు ప్రభావశీలులు గ్రామ పరిధిలో పలు చోట్ల బోర్లు వేయించారని, ఆ బోర్ల ద్వారా ట్యాంకర్లతో నీటిని పక్క నియోజకవర్గాలకు, రిసార్ట్‌లకు తరలిస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామస్థుల వివరాల ప్రకారం, ఈ బోర్లకు పంచాయతీ అనుమతి లేకపోవడమే కాక, సంబంధిత శాఖల నియమాలను కూడా బేఖాతరు చేస్తున్నారని తెలిపారు. “పొలాలకే కష్టపడి నీటిని పొందలేకపోతున్నాం. కానీ కొందరు పెద్దలు ట్యాంకర్లలో నీటిని అమ్ముతూ డబ్బు సంపాదిస్తున్నారు. అధికారులు మాత్రం మూగచూపు చూస్తున్నారు” అంటూ కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ అధికారుల దృష్టికి ఈ అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. కార్యదర్శి “తాను కొత్తగా ఈ బాధ్యతలు స్వీకరించాను” అంటూ సాకు చెబుతున్నారని, అధికారులు తక్షణ చర్య తీసుకోకుంటే తామే బోర్లు పీకేయడం తప్పదని గ్రామస్థులు హెచ్చరించారు.పర్యావరణ నిపుణులు భూగర్భ జలాల అధిక వాడకం గ్రామ భవిష్యత్ నీటి భద్రతకే ముప్పని హెచ్చరిస్తున్నారు. “ప్రతి బోరు అనుమతి ప్రకారమే ఉండాలి. భూగర్భ జలాల శోషణ నియంత్రణ లేకుండా సాగితే వచ్చే సంవత్సరాల్లో ఈ గ్రామాలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటాయి” అని ఒక నిపుణుడు సూచించారు.ఇక ప్రజలు కోరుకుంటున్న ప్రశ్న ఒక్కటే : గ్రామంలో జరుగుతున్న ఈ బోర్ల దందాపై అధికారులు ఎప్పుడు మేల్కొంటారు?.

# సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోండి.....

## కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి ప్రభుత్వ నేత్ర వైద్య నిపుణులు.. డాక్టర్ జి. భానుమూర్తి...







**మచిలీపట్నం(పెన్ పవర్) అక్టోబర్ 21:**

వయసుతో నిమిత్తం లేకుండా సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని లేకపోతే వాటి ప్రభావం కంటిపై పడుతుందని కృష్ణాజిల్లా అందత్వ నివారణ అధికారి మరియు మచిలీపట్నం జిల్లా సర్వజన ఆస్పత్రి ప్రముఖ నేత్ర వైద్యులు జి. భానుమూర్తి అన్నారు. మచిలీపట్నం మోడరన్ ఐ కేర్ నిర్వాహకులు మహమ్మద్ నియాజ్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ పాలెం ఉర్దూ షాది ఖానా లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ భానుమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భానుమూర్తి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో చంటి పిల్లలకు సెల్ ఫోన్ చూపించి ఫీడింగ్ ఇస్తున్నారని అది మంచి పద్ధతి కాదు అని అన్నారు. యువత ఎక్కువ సమయం సెల్ ఫోన్ ఉపయోగించడం వలన వయసు పెరిగిన తర్వాత దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు. సెల్ ఫోను అత్యవసర సమయాల్లోనే ఉపయోగించాలని, చీకట్లో సెల్ ఫోన్ వినియోగం మరింత ప్రమాదకరమని అన్నారు. ప్రతి ఒక్కరు కంటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా షుగర్ ఉన్న పౌరులు ప్రతి ఆరు నెలలకు చికిత్స పరీక్షలు పొందాలని అన్నారు. మెరుగైన కంటిచూపు కోసం పాలు, గుడ్లు, ఆకుకూరలు వంటి పోషక పదార్థాలు తీసుకోవాలని అన్నారు. మరో వైద్యులు సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ కాగిత రాకేష్ మాట్లాడుతూ న్యూరో కేసులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మెదడులోని కణి తలు, తలకు గాయాలు, మూర్ఛ, మెడనొప్పి, నడుము నొప్పి, కళ్ళు తిరగటం పార్కిన్సన్ సంబంధిచిన జబ్బులు ఉన్నప్పుడు ప్రాథమిక స్థాయి నుండే మందులు వాడి నివారణ చేసుకోవచ్చని అన్నారు. నరాల పనితీరు అంచనా వేయటానికి ఎలక్ట్రోమాయో గ్రాఫి పరీక్షలు అవసరం కావచ్చని అన్నారు. నరాల బలహీనత ఉన్నవారు విటమిన్లు ఖనిజాలు పుష్కలంగా ఉండే నారింజ జామ బెర్రీలు వంటి పండ్లు కూరగాయలు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు కూడా ఉంటాయని అన్నారు. నరాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మెదడు పనితీరు మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం తగినంత నిద్ర మరియు విశ్రాంతి తీసుకోవడం అవసరమని అన్నారు. మరో న్యూరో సర్జన్ డాక్టర్ పరస లక్ష్మీ భావన మాట్లాడుతూ సరైన పోషక పదార్థాలు తీసుకోకపోవడం వలన రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవటం తగిన వ్యాయామం నడక లేకపోవడం వలన యువతలో ఎక్కువగా నరాలకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ నరాలు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ధూమపానం మద్యం కు దూరంగా ఉండాలని సూచించారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు తమ సమయంలో కొంత సమాజం పేదవారికి కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని, పేదవారికి ఉచితంగా అందించే వైద్య సేవలు మాధవ సేవతో సమానమని అన్నారు. నేడు ఉచిత మెడికల్ క్యాంపులో పేదవారికి కాగిత రాకేష్,పరసా లక్ష్మీ భావన ఖరీదైన మందులను ఉచితంగా అందించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. కృష్ణాజిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరస మధుసూదనరావు మాట్లాడుతూ జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో పేదవారి కోసం మోడ్రన్ ఐ కేర్ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సీనియర్ డాక్టర్లతో ఉచితంగా వైద్యము మందులు అందించడం ఆదర్శమైన కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసిమ్ బేగ్ మాటలతో దీపావళి పండుగ రోజున డాక్టర్లు తమ కుటుంబంతో కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా మందులు అందించటం సంతోషదాయకమన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బావ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందిన పేదవారికి ఈ విధమైన ఉచిత మెగా శిబిరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య శిబిరం నిర్వహించి సుమారు 300 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మోడరన్ ఐ కేర్ యజమాని ఎండి. నియాజ్ ను అందరు అభినందించారు.

# పోలీసు అమర వీరులకు సెల్యూట్- ఎమ్మెల్యే నసీర్..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 21**

ప్రజాస్వామ్య పరిరక్షణే పరమావధిగా, సమాజ శ్రేయస్సే ఊపిరిగా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందించే పోలీసు అమర వీరుల త్యాగం చిరస్మరణీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసు అమవీరుల స్తూపం వద్ద ఎమ్మెల్యే నసీర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రశాంతంగా నిద్రపోతున్నామంటే, పోలీసులు తాము నిద్రలేని రాత్రులు గడిపి తమను రక్షిస్తుంటారని తెలిపారు. అసాంఘిక కార్యక్రలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రతినిత్యం విధి నిర్వహణలో తలమునకలవుతారని స్పష్టం చేశారు. కుటుంబానికి దూరం సమాజం కోసం అహర్నిశలు శ్రమించే పోలీసులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతుననామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై ఉక్కపాదం మోపేందుకు పోలీసులు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా మాదకద్రవ్యాల విక్రయాలు పెరిగాయని, దీంతో నేరాలకు అడ్డు ఉండేదని కాదని చెప్పారు. ప్రస్తుతం ఎంతో నిబద్ధతతో పని చేస్తున్న పోలీసు వారికి ఈ సందర్భంగా సెల్యూట్ చెప్పారు.

# పోలీసులకు యావత్ ప్రజానీకం ఋణపడి ఉంటుంది..

**జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..**





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 21.**

కంట కునుకు తీయకుండా ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడే పోలీసులకు యావత్ ప్రజానీకం ఋణపడి ఉంటుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్రజా రక్షణలో విశ్రాంతి ఎరుగని యోధులు పోలీసులంటూ అయన కొనియాడారు. మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నగరంపాలెంలోని పోలీస్ అమరవీరుల స్మారక స్తూపం వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పోలీసుల త్యాగాలను , అజరామరమైన వారి సేవలను స్మరించుకున్నారు. రెప్ప లేని కంటిని పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. ప్రజలకు ఎలాంటి ఆపద కలిగినా, ఎటువంటి కష్టం వచ్చినా దేవుడి కన్నా మొదట గుర్తుకువచ్చేది పోలీసేనన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అండగా ఉంటూ నైతిక బలాన్ని అందిస్తున్న వారి కుటుంబ సభ్యులకు సమాజం ఎప్పటికి కృతజ్ఞతగా ఉంటుందన్నారు. మా రేపటి కోసం తన నేటిని పణంగా పెట్టి పోరాడుతున్న ప్రతీ పోలీసుకి శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో మదర్ తెరిస్సా సేవా సమితి అధ్యక్షులు సముద్రాల కోటేశ్వరరావు , బీజేపీ జిల్లా కార్యదర్శి గోపు సాంబశివరావు, జనసేన నేతలు షేక్ మెహబూబ్ బాషా , కోలా అంజి , వడ్డే సుబ్బారావు, బద్రి , పవన్ , స్టూడియో బాలాజీ , వెంకట్ , జక్కా రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# శవరాజకీయం వైసిపి పార్టీ విధానం: గాదె వెంకటేశ్వరరావు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 21.**

20 రోజుల క్రితం కందుకూరు నియోజకవర్గం, గుడ్లూరు మండలంలో దారకానిపాడు గ్రామంలో జరిగిన దుస్సంఘటనను ఎవరు క్షమించకూడదని అన్నారు. ఆ చర్యకు పాల్పడిన వ్యక్తిని నిట్ట నిలువునా చంపేసిన తప్పులేదని అన్నారు. అలాంటి చర్యలను ఎవరూ సమర్థించ పోరని, ఇంత నానా యాగి చేసి కులాలకు పార్టీల వృద్ధాలను చూస్తున్న వైసిపి నాయకులు ఎవరైనా దమ్ముంటే కోర్టులు, పోలీస్ స్టేషన్లతో పనిలేకుండా అతని నిట్ట నిలువునా చంపేయాలని ఎజెండాతో వచ్చే దమ్ము ఎవరికైనా ఉందా అని సూటిగా ప్రశ్నించారు. అలా కాకుండా ఆ విషయం అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలని, పార్టీలకు రుద్దాలని, కుల గొడవలు పెట్టాలని చూస్తే ప్రజలు అంతకు ముందుకు లాగా అమాయకులు కాదని, వైసిపి నాయకులను తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. గత వైసిపి పాలనలో దళితులు, బీసీ లపై, ఇతర కులాలపై వారు చేసిన దాష్టికాలు అంతా ఇంత కాదని, ఈరోజు అధికారం పోయేసరికి వారికి అలవాటైన శవరాజకీయాలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. శవరాజకీయం వైసిపి పార్టీ డిఎన్ఏ లోనే ఉందని అన్నారు. అలాగే తాడేపల్లి నుండి విడతల వారీగా వైసిపి నాయకులను పంపి రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటీవల వైసీపీ నాయకులు అంబటి రాంబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఈ విషయం మీద స్పందించలేదని చెప్పడం ఆయన బాధ్యత వహించాలని చెప్పడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. కుల రాజకీయాలు గురించి మాట్లాడుతున్న అంబటి రాంబాబు కనీసం మీకు మాట్లాడ్డానికి కనీస నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. గతంలో ఒక బీసీ కులానికి చెందిన ఒక వ్యక్తి మురికి కుంటలో పడి చనిపోతే, వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన మొత్తంలో సగం వాటా అడిగినా ప్రబుద్ధుడివి నీవు అని అన్నారు. అలాంటి నువ్వు కూడా పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడడం ఏంటని అన్నారు. మైనింగ్ దగ్గర్నుంచి సత్తెనపల్లిలో అంబటి రాంబాబు చేసిన అరాచకాల సంగతి త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని, వాడికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే మరొక నాయకుడు జక్కంపూడి రాజా గతంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారని, ఆ పని చేసిన సమయంలో ఏ కొద్ది మొత్తంలోనైనా కులానికి ఉపయోగపడ్డావా నువ్వు అని, ఒకవేళ ఉపయోగపడితే చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నన్నాళ్లు కన్ను మిన్ను కనరాకుండా, ఈరోజు అధికారం పోయేసరికి కులం గుర్తుకు వచ్చి కులం మీద కపట ప్రేమ చూపించి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. అలాగే మరొక వ్యక్తి వంగవీటి నరేంద్ర కూడా ఇంటిపేరు అడ్డం పెట్టుకొని, తన యొక్క పెద్ద నాయకుడు లాగా భావిస్తూ పవన్ కళ్యాణ్ మీద నిందలు మోసే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. ఇంటిపేరు ఉన్నంత మాత్రాన నాయకులు అయిపోరని, అందుకు తగ్గట్టుగా ప్రవర్తిస్తేనే ప్రజలు ఆదరిస్తారని ఆ విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రవర్తిస్తే బాగుంటుందని అన్నారు. అలాగే తోట త్రిమూర్తులు లాంటి పెద్దలు కూడా ఈ విషయం మీద స్పందించిన తీరు, సరిగా లేదని, వ్యక్తిగత గొడవను తీసుకువచ్చి కులాలకు పార్టీలకు ముడి పెట్టే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. అలాగే చనిపోయిన బాధితుడు భార్య తాము మొదటి నుండి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులమని చెప్పినప్పటికీ, పవన్ కళ్యాణ్ ని ఈ విషయంలో లాగే ప్రయత్నం వైసిపి నాయకులు చేస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ స్పందించలేదని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని, స్పందించాల్సింది ప్రభుత్వం అని, ఇప్పటికే ప్రభుత్వం స్పందించి అన్ని విధాలుగా బాధితులకు మరియు బాధితుల కుటుంబాలకి న్యాయం చేసే విధంగా చూస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఇటీవల మంత్రులు వంగలపూడి అనిత , నారాయణ మరియు జనసేన పార్టీ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కూడా వెళ్లి వారిని పరామర్శించడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరొక ముందడుగు వేసి తన సొంత నిధులను వారి కుటుంబం నష్టపరిహారంగా చెల్లించిన విషయాన్ని మరొకసారి గుర్తు చేశారు. అలాగే సాయం అనేది జనసేన పార్టీ విధానమని, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టిన సమయంలో పార్టీ కోసం పెట్టిన ఏడు సిద్ధాంతాలలో ప్రథమ సిద్ధాంతం కులాలను కలిపే ఆలోచన విధానం అని చెప్పి అన్నారు. ఆ విధానంతోనే పవన్ కళ్యాణ్ పార్టీ నడుపుతున్నారని, అదే వైసీపీ పార్టీ వాళ్లకి మీ సిద్ధాంతమే ఏంటి అని అడిగితే శవ రాజకీయం అని చెప్పే పరిస్థితి ఉందని చెప్పి అన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టింది ఒక కులం కోసం కాదని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని, ఆ దిశగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ విషయాలన్నిటిని గమనించి, పవన్ కళ్యాణ్ కి మరియు కూటమికి అండగా నిలబడాలని చెప్పి కోరారు. అలాగే సీనియర్ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ జరిగిన హత్యను ఎవరు సమర్థించబోరని, చట్ట ప్రకారం నిందితులకు పడాల్సిన శిక్ష పడి తీరుతుందని, అదేవిధంగా బాధితులకు రావాల్సిన నష్టపరిహార విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. వైసిపి నాయకులు జగన్ రెడ్డి చేతిలో పాములుగా మారారని, ఆ విషయాన్ని గమనించి ఎక్కడికైనా వచ్చేటప్పుడు తమ వెంట ఒక నలుగురిని అయినా తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు. అలా కాకుండా జగన్ రెడ్డి ఒక షెడ్యూల్ ఇస్తే ఆ షెడ్యూల్ ప్రకారం మీడియా ముందుకు వచ్చేసి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు ఎవ్వరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వ్యక్తిగత గొడవలను కులాలకు పార్టీలకు రుద్దే ప్రయత్నం మానుకోవాలని చెప్పి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శిలు చట్టాల త్రినాథ్, నక్కల వంశీ, కార్పొరేటర్ ఎర్రం శెట్టి పద్మావతి, నాయకులు మధులాల్, లింగేశ్వరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సకాలంలో పంపిణీ చేయాలి

**తాసిల్దార్ గోపికృష్ణ**



**చీరాల,పెన్ పవర్,అక్టోబర్ 21**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లబ్ధిదారులకు సమయపాలనతో అందించాలంటూ తాసిల్దార్ గోపికృష్ణ సూచించారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు.రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా సక్రమంగా సరఫరా చేయాలన్నారు. వారిపట్ల మర్యాదగా, స్నేహశీలంగా మెలగాలని డీలర్లకు సూచించారు. అన్ని రికార్డులను బాగుగా మెయింటైన్ చేస్తూ అవకతవకలకు తావులేకుండా వ్యవహరించాలని హెచ్చరించారు.సి.ఎఫ్.ఎం.ఎస్ ఐడీలను అన్ని డీలర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, నిర్ణీత గడువులోపే డీడీలను చెల్లించాలని కోరారు. ఇంకా స్మార్ట్ కార్డులు పొందని లబ్ధిదారులకు కూడా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు.కార్యక్రమంలో సీ.ఎస్.డి.టి. ఓంకార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి వివాదం, తండ్రి మృతదేహానికి కన్నబిడ్డల నిరాకరణ!

**యడ్లపాడు మండలం, సొలస గ్రామంలో అమానవీయ ఘటన**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 21:**

యడ్లపాడు: మండలంలోని పాత సొలస గ్రామంలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదం కారణంగా, సొంత బిడ్డలే తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి నిరాకరించారు. గ్రామానికి చెందిన 80 ఏళ్ల గువ్వల ఆంజనేయులు అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తండ్రి మరణ వార్త తెలుసుకున్న పిల్లలు, ఆయన సంపాదించిన 20 ఎకరాల పొలం పంపకాలు తేలితేనే దహన సంస్కారాలు నిర్వహిస్తామని భీష్మించుకున్నారు.దీంతో, మృతుడి దేహం మూడు రోజులుగా ఇంటి వద్దే ఉండిపోయింది. గ్రామ పెద్దలు, పోలీసులు జోక్యం చేసుకుని, అంత్యక్రియలు నిర్వహించాలని నచ్చజెప్పినా ఆస్తి పంపకాల విషయంలో మొండి వైఖరిని వీడకుండా కన్నబిడ్డలు నిరాకరించడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

## పల్నాడు జిల్లా ఆర్టీసీ నుండి

# కార్తీకమాసం ప్రత్యేక యాత్ర సేవలు

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 21**

పల్నాడు జిల్లా ఆర్టీసీ కార్తీకమాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచరామ క్షేత్రాలు, మహానంది, యాగంటి, శ్రీశైలం మరియు ఇతర ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక యాత్ర బస్సు సేవలను ఏర్పాటు చేసింది. జిల్లా పరిధిలోని 6 డిపోల నుండి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులతో ఈ సేవలు నడపబడుతున్నాయి. ఈ బస్సులలో శుభ్రమైన సీటింగ్, ఆన్‌లైన్ రిజర్వేషన్, సురక్షిత ప్రయాణ వాతావరణం వంటి సౌకర్యాలు కల్పించబడ్డాయి. ప్రతి కార్తీక సోమవారం పంచరామ క్షేత్రాల దర్శనానికి ఆదివారం సాయంత్రం అన్ని డిపోల నుండి బస్సులు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా, కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం క్షేత్ర దర్శనం కోసం కాణిపాకం, అలమేలుమంగాపురం, శ్రీకాళహస్తి, శ్రీనగర్ గోల్డెన్ టెంపుల్ (కంచి)లకు ప్రత్యేక బస్సు సేవలు నడపబడతాయి. శబరిమల యాత్రికుల కోసం స్పెషల్ హైర్ పద్ధతిలో అందుబాటు ధరలలో బస్సులు ఏర్పాటు చేయబడతాయి. భక్తులు సమీప బస్ స్టేషన్లలో రిజర్వేషన్ సౌకర్యాన్ని వినియోగించుకొని, ఈ ప్రత్యేక యాత్ర బస్సుల ద్వారా సురక్షితంగా శైవ క్షేత్రాలను దర్శించుకోవాలని పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి సూచించారు.

# ఆస్ట్రేలియాపై ఎంపిక కాకున్నా 2027 వన్డే వరల్డ్ కప్‌లో అతడు ఉండాల్సిందే: రవిశాస్త్రి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సిరీస్ కు టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాకు చోటు దక్కని సంగతి తెలిసిందే. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా అక్టోబర్ 4న అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. 15 మందితో కూడిన స్క్వాడ్ లో జడేజాను తప్పించడం ఆశ్చర్యానికి గురి చేసింది. మొదట జడేజాకు రెస్ట్ అనుకున్నప్పటికీ ఆ తర్వాత ఈ సీనియర్ ఆల్ రౌండర్ ని తప్పించామని అగార్కర్ చెప్పాడు. దీంతో జడేజా వన్డే ఫార్మాట్ ఆడడంపై అనుమానాలు నెలకొన్నాయి. 2027 వన్డే వరల్డ్ కప్ లోనూ జడేజా ఆడతాడా లేదా అనే డౌట్స్ కూడా ఉన్నాయి. 2027 వన్డే వరల్డ్ కప్ సమయానికి ఆల్ రౌండర్ జడేజా ఖచ్చితంగా భారత జట్టులో ఉండాలని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. జడేజా జట్టులో ఎందుకు ఉండాలో కూడా వివరణ ఇచ్చాడు. రవిశాస్త్రి మాట్లాడుతూ.. "అందరూ 2027 వన్డే వరల్డ్ కప్ గురించి మాట్లాడుకుంటున్నారు. అతని వన్డే కెరీర్ ముగిసిందని ఎవరూ అనుకోవద్దు. 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికల్లో అతడు ఉంటాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. జడేజా ఫీల్డింగ్ చూస్తుంటే అతను 7-8 సంవత్సరాలు చిన్నగా ఉన్నాడేమో అనిపిస్తుంది. గ్రౌండ్ లో అతను బంతిని ఛేజ్ చేస్తూ ఆపడం చాలా గొప్పగా ఉంటుంది. ప్రస్తుతం భారత జట్టులో అక్షర్ పటేల్ ఉన్నాడు.

ఆస్ట్రేలియా లాంటి పర్యటనలో జడేజాకు ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో నేను అర్ధం చేసుకోగలను. ఆస్ట్రేలియాపై కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. ఒక స్పిన్నర్ సరిపోతాడు. కానీ 2027 వన్డే వరల్డ్ కప్ సౌతాఫ్రికాలో జరుగుతుంది. అక్కడ వేరు వేరు వేదికలపై వేరు వేరు జట్లతో ఆడాల్సి ఉంటుంది. నాకు తెలిసి ఇద్దరు స్పిన్నర్లు జడేజా, అక్షర్ ఆడతారనుకుంటున్నా". అని శాస్త్రి తెలిపాడు. ఆస్ట్రేలియా గడ్డపైనా జడేజా లాంటి అనుభవజ్ఞుడి అవసరం ఎంతైనా ఉంది. జడేజాను కాదని సుందర్, అక్షర్ కు ఛాన్స్ దక్కింది. చూస్తుంటే జడేజాను సైలెంట్ గా పక్కకు తప్పించి యంగ్ ప్లేయర్స్ సుందర్, అక్షర్ లకు వరల్డ్ కప్ సమయానికి ఎక్కువ ఛాన్స్ లు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నుభవజ్ఞుడైన జడేజా 204 మ్యాచ్‌ల్లో 231 వికెట్లు పడగొట్టాడు. 2,806 పరుగులు చేసి బ్యాట్ తోనూ సత్తా చాటాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలిచిన తర్వాత జడేజా అంతర్జాతీయ టీ20 క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే, టెస్ట్ క్రికెట్ లో కొనసాగుతున్నాడు. వన్డేల్లో ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ రాణించాడు. స్పిన్ ఆల్ రౌండర్ గా వన్డే జట్టులో రెగ్యులర్ ప్లేయర్ అనుకుంటే సెలక్టర్లు జడేజాకు ఊహించని షాక్ ఇచ్చారు.

# అది అత్యంత చెత్త నిర్ణయం.. రాహుల్‌ను నాలుగో స్థానంలో ఆడించండి: టీమిండియా మాజీ బ్యాటర్


**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘోరంగా ఓడిపోయిన తర్వాత తీవ్ర విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. ఎంతో అనుభవం కలిగిన టీమిండియా బ్యాటింగ్ లైనప్ ఆసీస్ బౌలర్లకు తలవంచింది. కనీసం పోరాడకుండానే చేతులెత్తేసింది. ఈ మ్యాచ్ ఓటమి సంగతి పక్కన పెడితే ఒక విషయంలో తీవ్ర చర్చ జరుగుతుంది. అదేంటో కాదు టీమిండియా వికెట్ కీపర్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్. ఐదో స్థానంలో ఎంతో అద్భుతమైన రికార్డ్ ఉన్న రాహుల్ పెర్త్ వేదికగా ఆసీస్ తో జరిగిన తొలి వన్డేలో ఆరో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. ఎంతో అనుభవమున్న రాహుల్.. అక్షర్ పటేల్ కంటే వెనుక బ్యాటింగ్ కు రావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ కు పంపడంపై టీమిండియా మాజీ బ్యాటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఫైరయ్యాడు. రాహుల్ ను నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపాలని కోరాడు. శ్రీకాంత్ మాట్లాడుతూ.. " మొదట వన్డేకు ముందు నేను రాహుల్ ను నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపాలని కోరాను. రాహుల్ ను నాలుగోస్ తాణంలో ఆడింది శ్రేయాస్ అయ్యర్ ను ఐదో స్థానంలో పంపించండి. జట్టు కూర్పు నాకు భయంకరంగా అనిపించింది. అక్షర్ పటేల్‌ను రాహుల్ కంటే ముందుగా ఎందుకు పంపుతారు?. 2019 ప్రపంచ కప్‌లో, రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. నాలుగు, ఐదు స్థానాల్లో అతనికి అద్భుతమైన రికార్డ్ ఉంది. రాహుల్ కంటే ముందు అక్షర్ పటేల్‌ను ప్రమోట్ చేయడం చాలా దారుణం". అని శ్రీకాంత్ అన్నాడు. వన్డేల్లో రాహుల్ కు ఐదో స్థానంలో సూపర్



రికార్డ్ ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్ లో ఐదో స్థానంలో 50కి పైగా యావరేజ్ ఉంది. అయితే ఏడాది కాలంగా శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ నుండి అతను ఒక స్థానం దిగజారి ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరో స్థానంలో కూడా రాహుల్ అదరగొడుతున్నాడు. ఒత్తిడి సమయంలో కీలక ఇన్నింగ్స్ ఆడుతూ జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఇటీవలే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయంగా 42 పరుగులు చేసి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

# వన్డే క్రికెట్ చరిత్రలో తొలిసారి.. బంగ్లాదేశ్‌పై వెస్టిండీస్ నయా వరల్డ్ రికార్డ్

**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డే క్రికెట్ లో వెస్టిండీస్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. ఫామ్ లో లేని వెస్టిండీస్ జట్టు వరల్డ్ రికార్డ్ అంటే ఆశ్చర్యపోవడం గ్యారంటీ. వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్ల మధ్య మంగళవారం (అక్టోబర్ 21) రెండో వన్డే ప్రారంభమైంది. ఢాకా వేదికగా షేర్ బంగ్లా నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసింది. ఈ మ్యాచ్ లో ఆశ్చర్యకరంగా వెస్టిండీస్ స్పిన్నర్ తో వేయించింది. అయితే విశేషం ఏమిటంటే 50 ఓవర్లు వెస్టిండీస్ స్పిన్నర్ల చేత బౌలింగ్ వేయించడం షాకింగ్ గా మారింది. పిచ్ స్పిన్ కు అనుకూలించడంతో విండీస్ జట్టు ఏకంగా 50 ఓవర్లు స్పిన్ కే ఇవ్వడం విశేషం. వెస్టిండీస్ ప్లేయింగ్ 11లో ఒక్క స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్ కూడా లేకపోవకడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఆల్ రౌండర్లు రూథర్ ఫోర్డ్, గ్రేవీస్ మీడియం పేస్ వేయగలిగిన వీరికి ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ ఇవ్వలేదు. పిచ్ మీద చాలా పగుళ్లు ఉండడంతో కెప్టెన్ షాయ్ హోప్ ఐదుగురు స్పిన్నర్లను ఉపయోగించాడు. అకేల్ హొసిన్, రోస్టన్ చేజ్, అలిక్ అథనాజ్, గుడాకేష్ మోతీ, ఖారీ పియరీ తలో 10 ఓవర్లు వేసి తమ స్పెల్ పూర్తి చేశారు. పిచ్ స్పిన్నర్లకు అనుకూలించడంతో విండీస్ మొత్తం 50 ఓవర్లను స్పిన్నర్లకే అప్పగించింది. పార్ట్ టైం స్పిన్నర్ అలిక్ అథనాజ్ కూడా 10 ఓవర్ల స్పెల్ వేశాడు.



| Bowler | O | M | R | W | NB | WD | ECO |
|---|---|---|---|---|---|---|---|
| Akeal Hosein | 10 | 1 | 41 | 2 | 1 | 2 | 4.10 |
| Roston Chase | 10 | 2 | 44 | 0 | 0 | 0 | 4.40 |
| Khary Pierre | 10 | 0 | 43 | 0 | 0 | 0 | 4.30 |
| Motie | 10 | 0 | 65 | 3 | 0 | 0 | 6.50 |
| Alick Athanaze | 10 | 3 | 14 | 2 | 1 | 0 | 1.40 |




వన్డే క్రికెట్ చరిత్రలో అసోసియేట్ జట్టు కాకుండా పూర్తి సభ్యత్వ జట్టుగా 50 ఓవర్లు స్పిన్ బౌలింగ్ వేసిన తొలి జట్టుగా విండీస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పింది. అంతకముందు ఈ రికార్డ్ శ్రీలంక పేరిట ఉంది. వన్డేల్లో శ్రీలంక మూడు వేరు వేరు మ్యాచ్ ల్లో 44 ఓవర్ల పాటు బౌలింగ్ చేయడం ఇప్పటివరకు అత్యధికం. 1996లో వెస్టిండీస్ పై.. 1998లో న్యూజిలాండ్ పై.. 2004 లో ఆస్ట్రేలియాపై జరిగిన వన్డే మ్యాచ్ లో శ్రీలంక 44 ఓవర్ల పాటు స్పిన్ బౌలింగ్ వేసింది. తాజాగా బంగ్లాదేశ్ పై వెస్టిండీస్ ఈ రికార్డ్ బ్రేక్ చేసింది. ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ కూడా తమ తొలి 7 ఓవర్లు స్పిన్నర్లు వేయడం గమనార్హం. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. పిచ్ స్పిన్ కు అనుకూలించడంతో విండీస్

స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఆతిథ్య బంగ్లా జట్టును కట్టడి చేశారు. 45 పరుగులు చేసిన సౌమ్య సర్కార్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 32 పరుగులు చేసి రాణించగా.. చివర్లో రిషద్ హుస్సేన్ 14 బంతుల్లోనే 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 39 పరుగులు చేసి చివర్లో జట్టును 200 స్కోర్ దాటించాడు. వెస్టిండీస్ బౌలర్లలో గుడాకేష్ మోతీ మూడు వికెట్లు పడగొట్టాడు. అకేల్ హొసిన్, అలిక్ అథనాజ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలో బంగ్లాదేశ్ గెలిచి 1-0 ఆధిక్యంలో ఉంది.



శివంగి వర్మ తాజా స్నాప్‌లలో ఉష్ణోగ్రతను పెంచారు

# అఖండ2.. బాలయ్య ఫ్యాన్స్ కు పూనకాలు ఖాయం!



సీనియర్ హీరో బాలకృష్ణ వరుస హిట్లతో ఫుల్ జోష్ మీదున్నారు. తన లక్కీ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తోన్న అఖండ2 సినిమాతో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నారు బాలయ్య. 2021లో రిలీజైన అఖండ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఉత్సాహంగా వెయిట్ చేస్తున్నారు. అఖండ సినిమాతో బాలయ్య మాస్ ఇమేజ్ కు కొత్త డైమెన్షన్ ను ఇచ్చిన బోయపాటి అఖండ2ను మరింత ఆధ్యాత్మిక, యాక్షన్ ఫ్రేమ్ లో తెరకెక్కిస్తున్నారు.

**అఖండ2 కోసం ఎదురుచూపులు**

ఈ నేపథ్యంలో అఖండ2 గురించి ఇప్పటికే చాలా విషయాలు బయటికొచ్చి అవన్నీ ఫ్యాన్స్, సదరు మూవీ లవర్స్ ను ఎంతగానో ఎగ్జైట్ చేస్తుండగా ఈ సినిమా గురించి ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వినిపిస్తోంది. అఖండతో పోలిస్తే అఖండ2 లో బోయపాటి యాక్షన్ సీక్వెన్స్ ను మరింత భారీగా ప్లాన్ చేశారని మొదటి నుంచి చెప్తూనే వస్తున్నారు.

**25 నిమిషాల యాక్షన్ సీక్వెన్స్**

అందులో భాగంగానే అఖండ2లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ 25 నిమిషాలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. అయితే అఖండ2లోని ఆ యాక్షన్ సీక్వెన్స్ ను చూసిన తర్వాత ప్ర ముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఆ యాక్షన్ ఎపిసోడ్ ను 20 నిమిషాల్లోపు ఉండేలా తగ్గించమని రిక్వెస్ట్ చేశారని సమాచారం. ఈ వార్తల్లో నిజమెంతన్నది పక్కన పెడితే ఒకవేళ నిజమైతే మాత్రం బాలయ్య ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయమనే చెప్పాలి.

**నార్త్ మార్కెట్ ను టార్గెట్ చేసిన అఖండ2**

మామూలుగానే బాలయ్య-బోయపాటి సినిమాల్లో ఎక్కువ యాక్షన్ ఉంటుంది. ఇప్పుడు అఖండ2లో బోయపాటి కావాలని నార్త్ ఆడియన్స్ కోసం ఆ యాక్షన్ సీక్వెన్స్ ను మరింత పెంచినట్టు చెప్తున్నారు కాబట్టి, ఇక ఇది ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవడం కూడా కష్టమే. అఖండ2లో బాలయ్య యాక్షన్, పెర్ఫార్మెన్స్ నెక్ట్స్ లెవెల్ ఉండటం ఖాయమని అర్థమవుతుంది. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తుండగా, 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో రామ్ ఆచంట, గోపీ ఆచంట అఖండ2 ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. డిసెంబర్ 5న అఖండ2 ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సారి మేకర్స్ నార్త్ మార్కెట్ పై ఎక్కువ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.



కావ్య థాపర్ టైమ్‌లెస్ ఎత్నిక్ స్టైల్‌తో ఆకట్టుకుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com